# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్

ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 07 నవంబరు, 2025 | పేజీలు :08


## ఎస్ఆర్ఎస్‌పి కెనాల్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని బిబి రాజు పల్లి బేబీ రాజు పల్లి గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ కాలువలో గురువారం గుర్తుతెలియని ఆడ మనిషి మృతదేహం కొట్టుకొచ్చిందని స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కెనాల్ కాలువ నుంచి బయటకు తీసి పరిశీలించారు.మృతురాలు చామన చాయ రంగు కలిగి వయస్సు 35" 40 సంవత్సరాల వరకు ఉంటుందని ,ఎత్తు సుమారు 5.3 కలదని ఆమె ఎరుపు రంగు జాకెట్ ,పసుపు రంగు పెట్టి కోట్ ధరించి ఉన్నదని తెలిపారు . మృతురాలి వివరాలు తెలిసినవారు ధర్మపురి సిఐ 8712656817, గొల్లపల్లి ఎస్సై 8712656826 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో

# మెరుగైన వైద్యం అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ నెలలో 263 ప్రసవాలు జరిగాయని, జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగడం పట్ల కలెక్టర్ వైద్యులను అభినందించారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్.బీ.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా ప్రభుత్వ స్కూల్స్ ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలల కు సర్టిఫికెట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బలహీనంగా, పోషక లోపాలతో ఉన్న పిల్లల కోసం రామగుండంలో ఎన్.ఆర్.సి ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఎన్.ఆర్.సి సెంటర్ ఏర్పాటు, స్టాఫ్ నియామకం కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలో పాజిటివ్ గా తేలిన టిబి కేసుల వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, అవసరమైన చికిత్స, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో టీబీ వ్యాధిగ్రస్తులు లేని పక్షంలో టిబి రహిత గ్రామాలను ప్రకటించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకం చర్యలు చేపట్టామని, ఎవరైనా వైద్యులు అందుబాటులో ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని నేరుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆర్థోపేడిక్, జనరల్ సర్జరీ, కంటి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని, వీటిని ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ పై ప్రత్యేక శ్రద్ధ పెడుతూ నిర్దిష్ట సంఖ్యలో పారిశుధ్య కార్మికులు విధులకు హాజరయ్యేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాలు ప్రాంగణం రెగ్యులర్ గా క్లీన్ చేసుకోవాలని అన్నారు. రామగుండం కు కేంద్రీకృత డ్రగ్ స్టోర్ తరలింపుకు చర్యలు తీసుకోవాలని అనువైన స్థలాన్ని ఎంపిక చేసి అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డే సర్వే ద్వారా జిల్లాలో గుర్తించిన బిపి, మధు మేహం వ్యాధిగ్రస్తులకు జీవన విధానంలో చేసుకోవాల్సిన మార్పుల పై ఏ.ఎన్.ఎం , ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఎన్.సి.డి ద్వారా గుర్తించిన మధుమేహం అధిక స్థాయి ఉన్న రోగుల్లో అవసరమైన వారికి కంటి పరీక్షలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆరోగ్యశాఖ పరిధిలో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా ప్రస్తుతం 4 గంటల 7 నిమిషాల వ్యవధిలో మనం ఫలితాలు అందిస్తున్నామని, దీనిని మరింత తగ్గించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే గానీ

# పట్టించుకోరా ?

### డేంజర్ జోన్‌లో పదిర బ్రిడ్జి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని పదిర బ్రిడ్జి వద్ద, రాగట్లపల్లి వెంకటాపూర్ రహదారి వెంట పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అంతేకాకుండా పదిరా బ్రిడ్జి వద్ద గోయ్యి ఏర్పడి, సిమెంటు పెచ్చులు ఊడి అల్లిన సలాకతో దర్శనమిస్తోంది. కామారెడ్డి, సిరిసిల్ల ప్రధాన రహదారి కావడంతో రోజు వందలాది వాహనాలు, లారీలు, ఇసుక ట్రాక్టర్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు కొనసాగిస్తాయి. బ్రిడ్జిపై ఏర్పడ్డ గోయ్యితో ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని మండలవాసులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు వివిధ పత్రికలలో ప్రచురణ జరిగిన చోద్యం చూస్తున్నారు. కనీస స్పందన లేకుండా పోతుందని, భారీ ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరేమోనని చెవులు కొరుక్కుంటున్నారు. పలు సామాజిక మాధ్యమాల్లో పెడితే నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. సంబంధిద అధికారులు ఘటన చోటును పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిపేట మండల వాసులు కోరుతున్నారు. మొట్టమొదటగా జనం కోసం జర్నలిస్టు అనే కార్యక్రమంలో భాగంగా మరమత్తు కంకర ఇసుకతో చేసిన ఫలితం లేకుండా పోయిందని శాశ్వత పరిష్కారం చూపాలని పేర్కోంటున్నారు. గుంతల వల్ల వాహనాలను తప్పించబోయి మరో ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ఇటీవలే తెలంగాణలో ట్రక్కు బస్సును ఢీ కొట్టడంతో పదుల సంఖ్యలో అమాయకపు ప్రజలు దుర్మరణం చెందిన విషయం పాఠకులకు విధితమే.

## చిన్న నీటి పారుదల వివరాల గణాంక ప్రక్రియ

# పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/నిర్మల్:** చిన్న నీటిపారుదల గణాంక వివరాల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో,7వ చిన్న నీటి పారుదల గణాంక నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ జిల్లాలో చిన్న నీటి పారుదల కింద వచ్చే సహజ,మనవ నిర్మిత బోరు బావులు చెరువులు,కుంటలు,కాలువలు,తదితర వివరాలన్నింటినీ పకడ్బందీగా సేకరించాలని అన్నారు.ఈ సర్వే నిర్వహణ కొరకు గ్రామీణ స్థాయిలో జిపిఓలు,పంచాయతీ కార్యదర్శులను ఎన్యుమరేటర్లుగా నియమించాలని అన్నారు.వివరాల నమోదుకు సంబంధించి నిర్దేశించిన అప్లికేషన్ గురించి సర్వే అధికారులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని వివరించారు.చిన్న నీటిపారుదల వివరాలన్నింటిని ఖచ్చితత్వంతో నమోదు చేయాలనిన అన్నారు.ఈ వివరాలు ప్రభుత్వాలకు పాలసీలు రూపొందించడంలో తోడ్పడతాయని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో రత్న కళ్యాణి,జిల్లా ప్రణాళిక అధికారి జీవరత్నం వివిధ శాఖల అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**ప్రజాపక్షం/చందుర్తి :** ప్రధానమంత్రి మోదీ కానుగా కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పదవ తరగతి విద్యార్థులకు అందజేస్తున్న సైకిళ్ల ను వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ చెన్నమనేని వికాస్ రావు గురువారం మండలం లోని చందుర్తి , మల్యాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందజేశారు.కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ సిఎస్ఆర్ నిధులతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20 వేల సైకిళ్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నారని , పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విద్యా,వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు.ఆడపిల్ల పుడితే బరువు కాదు బంగారం అని తల్లి దండ్రులు భావించే లాగా బేటీ బచావో , బేటీ పడావో కార్యక్రమం కొనసాగుతుందన్నారు.విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి బండి సంజయ్ కి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వినయ్ కుమార్ , పాఠశాలల ప్రధానోపాధ్యాయులు



ప్రతిమ , శరత్ చంద్ర ,ఎంపిడివో రాధ, బిజెపి మండల అధ్యక్షులు విజేందర్ , నాయకులు సిరికొండ శ్రీనివాస్ , అల్లాడి రమేష్ , తిరుపతి, రాకేష్ , మార్త సత్తయ్య ,లోకోజు సతీష్ ,ఏఎంసి డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సి.హెచ్ భువనరెడ్డి యస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు. ఇటీవల సిరిసిల్ల జిల్లా కొత్తపేట గ్రామంలో జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నాలుగు జిల్లాల 69వ యస్‌జిఎఫ్ అండర్ 17 బాల బాలికల హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి సిహెచ్ భువనరెడ్డి అత్యంత ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తగ్రామం, మహబూబ్‌నగర్ జిల్లాలో నవంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న 69వ యస్‌జిఎఫ్ బాలబాలికల రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థిని పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, వినోద్‌రావు, వియయం ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త, రబీంద్ర పాత్రో, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, అమరేందర్లు అభినందించారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన ర్యాలీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు లీడ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాలు, కాలుష్యం, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కేశవపట్నం హైస్కూల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు నినాదాలతో ప్రజలకు సందేశమిచ్చారు. అనంతరం ఉపన్యాసాలు, నాటకాల ద్వారా మాదకద్రవ్యాల ముప్పు, సోషల్ మీడియా ప్రభావాన్ని వివరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల డైరెక్టర్ వి.శ్రీకాంత్, కరస్పాండెంట్ రేణుక, ప్రిన్సిపాల్ కొమురయ్య, లీడ్ అకాడమిక్ కో ఆర్డినేటర్ అంజి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల చైతన్య ప్రయత్నాన్ని అధికారులు, తల్లిదండ్రులు అభినందించారు.

## పోతుగల్ మార్కెట్ కమిటీ సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోతుగల్ మార్కెట్ కమిటీ సమస్యలు పరిష్కరించాలని జిల్లా సూపరిండెంట్ కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పోతుగల్ లోని ఐదు ఎకరాల్లో ఏఎంసీ యార్డును నిర్మించి ఎత్తు పల్లాలు సమానం చేయకుండా ప్రహరీ నిర్మించి చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. ఎత్తు పల్లాలు ఉండడం చేత వర్షపు నీరు నిలిచి ధాన్యం ఎండబోయకుండా ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు. మూడేళ్ల క్రితం వర్క్ షెడ్డు నిర్మించారని కనీసం గోదాం కూడా లేదనీ రైతులకు విశ్రాంతి గది, టాయిలెట్స్ సదుపాయాలు కూడా నామమాత్రంగా ఉన్నాయనీ ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రహరీ గోడ వర్షాలకు కూలిపోయిందని,ఏఎంసి కొనుగోలు కేంద్రంలో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, మాయిశ్చర్ యంత్రాలు సరపర చేయడానికి మాత్రమే పనిచేస్తున్నాయని, గత పది సంవత్సరాలుగా ఇలాంటి సేవ



లకే ఏఎంసి పరిమితమైందని, ఇక్కడ పనిచేసే కార్యదర్శి కి గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండలాలకు ఇన్చార్జిగా ఉండడం చేత అభివృద్ధి పనులను చూసుకోవడానికి సిబ్బంది లేక పనులు కుంటుపడుతున్నాయన్నారు. కొత్త పాలకవర్గం కోటి 80 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశారనీ వాటికి మంజూరు ఇంకా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జోగు నరసయ్య పాల్గొన్నారు.

## బాధ్యతగా వ్యవహరిద్దాం,రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

**ప్రజాపక్షం/వేములవాడ :** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన అదనపు వేములవాడ ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం, కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకో



వాలి. పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు తిప్పాపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించారు .ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మక్క రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/చొప్పదండి:** మక్క రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మరో సానుకూల నిర్ణయం తీసుకుందని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు. ఇప్పటి వరకు ఎకరానికి 18 క్వింటాళ్ల వరకే మక్కలను కొనుగోలు చేస్తుండగా తాజాగా ప్రభుత్వం 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు పరిమితి పెంచినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 125 కొనుగోలు కేంద్రాల ద్వారా 23131 టన్నుల మక్కలను కొను



గోలు చేసినట్లు తెలిపారు. మక్కల మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి రూ.2400 కోట్ల వరకు వ్యయం చేస్తూ రైతులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. కేంద్రం కొనుగోలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు మద్దతుగా నిలబడిందన్నారు. రైతు చెమట వృధా కాకూడదన్న ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఎకరానికి 25 క్వింటాళ్ల మక్కలను కొనుగోలు చేయడం వల్ల రైతులకు నిజమైన ఊరట అందుతుందని చెప్పారు. మక్కల కొనుగోలు పరిమితి పెంచడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగించిన పోలీసులు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఓదెల కార్తీక్ ఇటీవల ఫోన్ పోగొట్టుకున్నాడు. సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సిఈఐఆర్ పోర్టల్‌లో ట్రేస్ చేసి దొరికిన ఫోన్‌ను పోలీసులు బాధితుడికి గురువారం ఎస్ఐ శేఖర్ రెడ్డి అప్పగించారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి సూచించారు.

## ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామానికి చెందిన జనగాం రవీందర్ అనే రైతు తన ఇంటి వద్ద నిలిచి ఉన్న రెండు ట్రాక్టర్ల బ్యాటరీలు, బ్రిక్ మేకింగ్ వైబ్రేటర్లను బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వాటి విలువ దాదాపు రూ.30 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## మహిళల హక్కుల కోసం పోరాడుదాం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మహిళలు తమ హక్కుల సాధన కోసం పోరాడాలని ఐద్వా జిల్లా కార్యదర్శి విమల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని 14వ జాతీయ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి, నూతన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికైన మహిళలు మల్లారపు నరసవ్వ, కోనేటి లక్ష్మి, గౌరీ భారతి, కంపోజ శకుంతల, నీల కవిత, గద్దం రుచిత, గొల్లపల్లి రేణుక, నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారెంటీలు, పావుల వడ్డీ, వడ్డీ లేని రుణం, పెన్షన్, మద్యం బెల్ట్ షాపులు, డ్రగ్స్, గంజాయి, హత్యలు, హింసలు, మహిళలపై జరుగుతున్న దాడులు ఇలా ప్రతి సమస్యపై అఖిల భారత ప్రజాతంత్రా మహిళా సంఘం ముందు వరుసలో నిలబడి మహిళల హక్కుల కోసం పని చేస్తుందని, జాతీయ మహాసభలో మహిళలందరు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

## సభ్యత్వాలతో యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తాం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు పట్టణాలలో సభ్యత్వాలు చేసి యాదవ సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేసి యాదవుల్లో చైతన్యం తీసుకొస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాపల్లి గ్రామంలో యాదవులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశంలో జిల్లా ముఖ్య కార్యవర్గ సభ్యులు మోతుకు మహేష్ యాదవ్, జంగా జలందర్ యాదవ్, ఎక్కల్ దేవి లక్ష్మన్ యాదవ్, లాలీ చావుల రాంచరణ్ యాదవ్ లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘాన్ని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసి యాదవ హక్కులను సాధించుకుంటామన్నారు. సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర అంశాలపై చర్చించారు. అనంతరం గ్రామ యాదవ సంఘ సభ్యుల సభ్యత్వాలు నమోదు చేసి 39 మందికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులను జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘ నాయకులు ఎక్కల్ దేవి భూమయ్య, ఎక్కల్ దేవి కొమురయ్య, పెరుగు గంగయ్య, ఆధరవేణి గంగయ్య, బొల్లి అంజయ్య, పెరుగు మహేష్, ఎక్కల్ దేవి చంద్రయ్య సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మరిచిన ప్రభుత్వం

**ప్రజాపక్షం/ముత్తారం :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నేటికీ కూడా ప్రారంభించని ప్రభుత్వంపై బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో రైతులు వరి పంట పొలాలను కోసుకొని కళ్ళంలో ధాన్యం ఆరబెట్టినప్పటికీ నేటికీ కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని పరిస్థితి ఉందని,కోతలు ప్రారంభమై వరి ధాన్యాన్ని అమ్మేందుకు సిద్ధంగా ఉన్న నేటి వరకు కూడా కొనుగోలు కేంద్రాలు ప్రారంభాల ఊసే లేదన్నారు. ఒకవైపు అన్నదాత భారీ వర్షాలతో నష్టపోయి తీవ్ర ఆందోళనకు గురవుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. మండలంలో కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారోననేదానిపై కూడా ఎలాంటి స్పష్టత లేదని తెలిపారు. దీంతో రైతన్న దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని, ఇదే అదునుగా భావించిన దళారులు రైతుల వద్ద తక్కువ ధరకే కొనుగోళ్లు చేయడంతో రైతులు



తీవ్ర నష్టపోతున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు అసలు రైతులను పట్టించుకోవడమే మానేశారని, పంట నెలకొరిగిన కనీసం వచ్చి సందర్శించకుండా కేవలం హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా స్పందించి మండలంలో కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించి, కొనుగోలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గురువారం రోజున పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ అయ్యప్ప టెంపుల్ వద్ద రోడ్ డెవలప్మెంట్ పనులను మున్సిపల్,ఆర్టీసీ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి బస్టాండ్ స్థలంను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ అధ్యక్షతన గత నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ మరియు అయ్యప్ప టెంపుల్ వద్ద ఆర్టీసీ బస్సులు ఫ్రీ లెఫ్ట్ వెళ్లే విధంగా అదే విధంగా కార్లు మోటార్ సైకిల్ వాహనదారులు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా వెళ్లే విధంగా రోడ్ వెడల్పు చేయుటకు అధికారులతో స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. త్వరలోనే RTC ఉన్నత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారి భావ్ సింగ్,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ కిరణ్,గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్‌నాగ భూషణం,పెద్దపల్లి స్టేషన్ మాస్టర్ కె ఆర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జగదీష్ మరియు లైన్మెన్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు నుంచి వచ్చే లింక్లు ఓపెన్ చేయవద్దని ఎస్సై రవికుమార్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేషనపల్లి బస్టాండ్ ఆవరణంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ సి పి ఆదేశాల మేరకు గురువారం రాత్రి ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు అధికారులమని మీకు లోన్ మంజూరు చేస్తామని రుణమాఫీ వస్తుందని కేవైసీ అప్డేట్ చేయాలని మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయవద్దు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని గ్రామ అవసరాలకు ఇవ్వాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ భూమిని గ్రామ అవసరాలకు ఇవ్వాలని పలుమార్లు అధికారికంగా దరఖాస్తు ద్వారా కోరినప్పటికీ కూడా అధికారులు పట్టించుకోవడంలేదని ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ అవసరాలకు ప్రభుత్వ భూమి ఇవ్వాలని కోరితే అధికారులు పట్టించుకోవడం లేదని తాజా మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మంపల్లి గ్రామ శివారులోని 615, సర్వే నెంబర్ 617, తోపాటు 618 సర్వే నెంబర్లలో సుమారుగా వెయ్యి ఎకరాల భూమి ఉన్నట్లు ప్రభుత్వ అధికారులు లెక్కలు చూపిస్తున్నారని తెలిపారు. ఎంతో విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, ప్రభుత్వ భూమిని కాపాడి భూమి లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లోని యూత్ సభ్యులకు ఆట స్థలం, రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం స్థలం కేటాయించాలని తహాశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్‌కు విజ్ఞప్తి చేవామని తెలిపారు. కొంత మంది రైతులకు పట్టాలు ఇచ్చిన హద్దులు చూపించలేదని, ఆ భూమి సేద్యం చేయడానికి అనుకూలంగా లేదన్నారు. కొంత మంది ఈ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇతరులకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ భూమిలో పట్టాలు ఇచ్చిన రైతుల వివరాలు, మిగులు భూమి వివరాలను గ్రామ సభలో వివరించి, మిగులు భూమిని గ్రామ అవసరాలకు, భూమి లేని నిరుపేదలకు ఇవ్వాలని కోరారు.



# అబివృద్ధిపై సవాల్.. చర్చకు రండి

**ప్రజాపక్షం/పాలకుర్తి :** ఉమ్మడి రామగుండం మండలంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరిగిందా? లేక 20 నెలల కాంగ్రెస్ ప్రజాపాలనలో అభివృద్ధి జరిగిందా? అనే విషయంపై చర్చకు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పాలకుర్తి మండల కాంగ్రెస్ నాయకులు బహిరంగ సవాల్ విసిరారు. గురువారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో పాత్రికేయులతో వారు మాట్లాడుతూ, రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న వందల కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. రాజ్‌ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వణుకుతున్నారని, రానున్న రోజుల్లో తమకు గుర్తింపు లేకుండా పోతుందని భయపడ్తున్నారన్నారు. రామగుండం నియోజకవర్గంలో ఇక బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదనే విషయాన్ని ప్రజలు గుర్తించిన, ఆ పార్టీ నాయకులు మాత్రం ఇంకా గుర్తించకపోవడం వారి అవివేకమన్నారు. మాజీ ఎంపీపీలు ఉరిమెట్ల రాజలింగం, గంగాధరి రమేష్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచిలు పర్శవేని శ్రీనివాస్, పొన్నం సత్తయ్యగౌడ్, మాజీ ఎంపిటీసీ సభ్యులు పాత రవీందర్, నాయకులు తుంగ నర్సయ్య, గోలి రాజుకుమార్, కాసర్ల కిరణ్, కాదాశి తిరుపతిలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తులు, సంస్థలు రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు 2025 కొరకు ఈనెల 20లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన దివ్యాంగ వ్యక్తులు, దివ్యాంగుల కోసం పనిచేసే సంస్థల నుండి ఆన్లైన్ wdsc.telangana.gov.in ద్వారా దరఖాస్తులు సమర్పించాలని, హైదరాబాద్ లో జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం2025 సందర్భంగా రాష్ట్రస్థాయి లో ఎంపికైన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారిక అవార్డును అందించడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9440852495 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు ఆ ప్రకటనలో తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణపై కార్యదర్శి ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామంలో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి తాను కూడా ఉద్యోగాన్ని మరిచి పరిశుద్ధ నిర్వహణ కార్యక్రమాలు చేస్తూ గ్రామాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా మార్చడమే తన ధ్యేయంగా పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఎంపీడీవో సురేష్ ఆదేశాలను పాటిస్తూ ఓడేడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక చొరవతో తీసుకుంటూ గ్రామంలో రోజుకు ఒక వీధిలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను తన సిబ్బందిని వెంట వేసుకొని పంచాయతీ కార్యదర్శి రాజేందర్ స్వయంగా పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి చొరవ తీసుకుంటున్నారు. గురువారం ఓడేడ్ నుండి మంథని కి వెళ్లేనుండి ప్రధాన రహదారికి ఇరువైపులో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలిసి తొలగించారు.అంతేకాకుండా ప్రతిరోజు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షించడం, సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టడం, అవసరమైతే సిబ్బందితో కలిసి పనిచేయడం వంటివి చేస్తున్నారు. గ్రామంలో నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు తన సిబ్బందిని వెంట వేసుకొని తాను సైతం పనులు చేయడం పట్ల గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శిని, గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందిస్తున్నారు.



# గుండెపోటుతో మటన్ షాప్ వ్యాపారి మృతి

**ప్రజాపక్షం/రామగిరి :** సెంటినరి కాలనీలోని గురువారం 11 గంటలకు మటన్ షాపు నిర్వహిస్తున్న మొగిలి దుర్గయ్య జాతిలో నొప్పితో ఒక్కసారిగా తన షాప్ వద్ద కుప్పకూలిపోయాడు 108 అంబులెన్స్ లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా గుండె పోటుతో చనిపోయాడు ఇతను పేద కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటు జీవనోపాధి కోసం కాలిలో మటన్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతనికి భార్య ఒక కూతురు కొడుకు ఉన్నారు. ఈ సంఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

# ఆకెనపల్లి రహదారిపై పొదల తొలగింపు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లిఎగ్లాస్‌పూర్ మధ్యన ప్రధాన రహదారికి ఇరువైపుల పెరిగిన చెట్లు, పొదలను బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా గురువారం తొలగించారు. ఇటీవల గ్రామ సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ సతిమణి మనాలి ఠాకూర్‌కు రహదారి సమస్య గురించి తెలిపి పొదలను తొలగించాలని కోరారు. ఈ మేరకు పొదలను తొలగించినట్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అంతర్గాంపాలకుర్తి మీడియా కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మాజీ ఉప సర్పంచి బరుపటి తిరుపతిలు తెలిపారు.

# సైబర్ జాగృతి దివస్‌పై విద్యార్థినులకు అవగాహన

**ప్రజాపక్షం/గోదావరిఖని :** సైబర్ మోసాలపై ప్రజలను చైతన్య పరిచేందుకుగాను గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సైబర్ జాగృతి దివస్‌పై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ, ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో ఎక్కువగా అమాయక ప్రజలు మోసపోతున్నారన్నారు. బాధితుల్లో ఎక్కువగా క్రిప్టో, బిట్‌కాయిన్, ఫ్రాడ్స్, ఎంఎల్ఎం ఫ్రాడ్‌కు సంబంధించిన వారే ఉన్నారని వీరిని అప్రమత్తం చేసుందుకు పోలీసులు ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపడ్తున్నట్లు తెలిపారు. డిజిటల్ అరెస్టుకు సంబంధంచి సైబర్ క్రైమ్ ఏలా జరుగుతుందో విద్యార్థినిలకు వివరించారు. ఒకవేళ అలాంటి కాల్స్ వస్తే వాటికి ఏలా స్పందించాలి, జాగ్రత్తగా ఏలా వ్యవహరించాలో తెలిపారు. ఎవరైన సైబర్ క్రైమ్‌కు గురైనట్లయితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సెల్‌ఫోన్ ఉపయోగించే విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కళా ఉత్సవ్-2025లో విద్యార్థినికి బహుమతి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంటు(టిజిఐఆర్‌డి) కార్యాలయ అవరణలో జరిగిన తెలంగాణ రాష్ట్ర కళా ఉత్సవ్ 2025 కార్యక్రమంలో పాల్గొని పాటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామగుండం పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినికి తృతీయ బహుమతి లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. గురువారం జరిగిన ఈ పోటీల్లో విద్యార్థినికి బహుమతి లభించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ వారు దేశంలోని పాఠశాల విద్యార్థుల కళాత్మక ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# సైబర్ మోసాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్** : ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే దిశగా విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇందులో బాగంగా గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ సిబ్బందితో ఉదయం వాకింగ్ చేసే ప్రజలను కలుసుకుని, సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను పోలీసులు ప్రత్యక్షంగా కలుసుకుని, సైబర్ మోసాల నుండి రక్షించుకునే విధానాల గురించి వివరించారు. ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు చేయడం, షాపింగ్, ట్రేడింగ్, సోషల్ మీడియా ఉపయోగించడం వంటి సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ మోసగాళ్లు పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని, ఫోన్ కాల్స్, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా లింక్స్, ఆన్‌లైన్ ఇన్వెస్ట్మెంట్స్ ద్వారా వ్యక్తిగత వివరాలు దొంగిలించి ఖాతాల్లో నుంచి డబ్బు తీసుకుంటున్నారని తెలిపారు. బ్యాంకు వివరాలు, ఓటిపి, ఆధార్, పాన్ నెంబర్




వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వరాదు అని సిఐ అన్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలి, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ప్రజలకు సూచించారు.

## మహిళ భద్రతపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీసులు గురువారం విద్యార్థినులకు మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, గ్రామ ప్రజల్లో మహిళా హక్కులు, వ్యక్తిగత శుభ్రతపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. మహిళలు, విద్యార్థినుల పట్ల ప్రత్యేక దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లాంటి అంశాలపై విద్యార్థినులకు వివరించారు. మహిళలు, విద్యార్థినులు అత్యవసర సమయంలో షీటీంకు 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాలు త్వరగా నమోదు చేయాలి

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** పంట నష్ట వివరాలు త్వరగా నమోదు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మండల అధికారులకు సూచించారు. కరీంనగర్ రూరల మండలంలోని తీగలగుట్టపల్లి, దుర్శేడ్, మొగ్దుంపూర్, చామనపల్లి, గోపాల్‌పూర్, నగునూర్ గ్రామాల్లో గురువారం పర్యటించారు. ఈ సంధర్బంగా నష్టపోయిన పంటలను, ఎరువుల దుకాణాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మండల అధికారులు పంట నష్ట వివరాలను రెండు రోజుల్లో జిల్లా కార్యాలయంలో అందించాలని ఆదేశించారు. రైతులు పంటలకు సంబంధించిన ఎరువులను సరిపడా నిల్వ ఉంచుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు తేమ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏవో సత్యం, ప్యాక్స్ సీఈవోలు వేణు, రమేష్, మనోజ్, ప్యాక్స్ డైరెక్టర్ కందుల రమేష్ తదితరులున్నారు.

## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు అన్నారు. ఈ సంధర్బంగా యువకులు వాలీబాల్, నెట్ అందించి మాట్లాడారు. శ్రీరాములపల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్, నెల్ అందించడంతో పాటు గ్రామీణ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సలీం, గ్రామ యువకులు రాకేష్, వరుణ్, నాగరాజు, రాకేష్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజాపక్షం/రామగిరి:** రత్నాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, క్లబ్ కోశాధికారి కొప్పుల శ్రీపాద రావు, డైరెక్టర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి సహకారంతో నిర్వహించారుఈ శిబిరంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి వారికి ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ లోని రేకుర్తి ఆసుపత్రికి తీసుకెళ్తాము అనిలయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 500 మందికి ఉచిత కంటి ఆపరేషన్లను అన్ని వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించి చేయించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రామగిరి మండలంలోని అన్ని గ్రామాలలో ఇలాంటి కంటి వైద్య శిబిరాలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.కంటి ఆపరేషన్ల ద్వారా దృష్టి సమస్యలు తగ్గిపోవడమే కాకుండా, కంటి చూపు కోల్పోయే ప్రమాదం కూడా తగ్గుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది తెలిపారుఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కళాదర్ రెడ్డి, ఎల్‌సీఎఫ్ కోఆర్డినేటర్ మోలుమురు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంజన్న,తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** భవన నిర్మాణ రంగ కార్మికులకు మరణ ఉపశమన సహాయం పెంపు చేయడం జరుగుతుందని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన, నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, ఇదివరకు అందించే ప్రమాద మరణ ఉపశమనం/సహాయం (ఆరు లక్షల రూపాయలు , దహన సంస్కారాల ఖర్చు 30 వేల రూపాయల ను కలిపి మొత్తం పది లక్షల రూపాయలకు, సాధరణ మరణ ఉపశమనం/సహాయం ఒక లక రూపాయలు, దహన సంస్కారాల ఖర్చు 30,000/ను కలిపి మొత్తం రెండు లక్షల రూపాయలకు)కు పెంచడం జరిగిందని అన్నారు.ఈ రెండిటిని కేంద్ర భీమా నియంత్రణ అభివృద్ధి అధారిటీ మార్గదర్శకాలు పాటించే మధ్యవర్తి సంస్థ ద్వారా అమలుపర్చడం జరుగుతుంది. భవన, నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్ కార్డు పొంది ఉన్న కార్మికులకు, తెలంగాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందించబడుతున్న వివాహ సహాయం, ప్రసూతి ప్రయోజనాల ద్వారా అందే 30,000/ రూపాయలు పొందుటకు సంబంధిత పత్రాలు జత చేసి, మీ సేవా ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి అట్టి దరఖాస్తును సమీప కార్మిక శాఖ కార్యాలయంలో అందించాలని అన్నారు. భవన, నిర్మాణ కార్మికుల చట్టం కింద నిర్వచించిన పనులు చేసుకొను అర్హులైన కార్మికులకు, తెలంగాణ ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలులో మధ్యవర్తుల ప్రమేయం ఉండదని సహాయ కార్మిక అధికారి ఎం.కే. హేమలత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూల్చిన వాటిని కట్టించేందుకు కమిషన్‌ల దోపిడీ కార్యక్రమం



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** రామగుండం ప్రాంతంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న కూల్చివేతలపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండంలో కూల్చిన వాటిని కట్టించేందుకు కమిషన్‌ల దోపిడీ కార్యక్రమం పేరుతో దోపిడీ జరుగుతోందని ఆయన విమర్శించారు. చిన్నచిన్న వ్యాపారులు, పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. బుధవారం రోజున రాత్రి ఆకస్మికంగా దారి మైసమ్మ గుడులను కూల్చి వేయడం ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి బస్తీలో ప్రజలు ప్రతి సంవత్సరం మైసమ్మ తల్లిని పూజిస్తూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించే ఆచారం ఉన్నదని గుర్తుచేశారు. అటువంటి ఆరాధ్య దైవాల గుడులను ఎవరు కూలగొట్టమని ఆదేశించారు? ఎవరి ఆజ్ఞతో ఈ చర్య జరిగింది? అంటూ ప్రశ్నించారు.దారి మైసమ్మ గుడులను మున్సిపాలిటీ కూల్చిందా? లేక సింగరేణి సంస్థ కూల్చిందా? అన్న విషయం ఇప్పటికీ స్పష్టంగా తెలియకపోవడం గోదావరిఖని ప్రజల్లో అయోమయాన్ని కలిగిస్తోందని ఆయన తెలిపారు.ఈ ఘటనపై ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల సెంటిమెంట్లను కించపరిచే విధంగా ఎవరు వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుకంటి చందర్ అన్నారు. కూలగొట్టిన గుడులను తిరిగి పునర్నిర్మించే బాధ్యత ప్రస్తుత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌దే అని ఆయన స్పష్టం చేశారు.ప్రజల నమ్మకాలు, భక్తి భావాలు కూల్చివేతల కింద దెబ్బతినకూడదు. దారి మైసమ్మ గుడులను తక్షణమే పునర్నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు.

## మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ఆవిష్కరన

**ప్రజాపక్షం/పెద్దపల్లి:** మెడి వాయిసెస్ వైద్య రంగ మ్యాగ్జిన్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం సమీకృత కలెక్టరేట్ లోనే తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ , మెడ్ వాయిసెస్ మ్యాగజైన్ కో ఫౌండర్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ ఎం ఓ డాక్టర్ సిహెచ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## బిసిలతో చెలగాటమాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలతో చెలగాటమాడుతున్నాయని బిసి జేఏసీ నాయకుడు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ ధ్వజమెత్తారు. ప్రభుత్వాల వైఫల్యాన్ని నిరసిస్తూ బిసి జేఏసీ నాయకుడు దొగ్గలి శ్రీధర్ ఆద్వర్యంలో కోర్టు చౌరస్తాలోని రాజ్యాంగ సిద్దాంతకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష చేపట్టారు. ఈ సంధర్బంగా కనకయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాన్ని నిరసిస్తూ నవంబర్ 13న స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్మదీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం శాతవాహన యూనివర్సిటీలో జరగబోయే గవర్నర్ కార్యక్రమాన్ని అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ నాయకులు రాచమల్ల రాజు, నారోజు రాకేష్ చారి, రంగు సంపత్ గౌడ్, ఆది మల్లేశం, మాదాసు సంజీవ్, వాయిల రాజ్‌కుమార్, కాసరాజు, గాజ ప్రజ్యోత్, ఆశిష్ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, కాయతోజి బ్రహ్మచారి, కుసుంబ ఆదర్శ్, నితిన్, రాజేష్ గౌడ్, బిసి జేఏసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిరిసేడు కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు బిజెపిలో చేరిక

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరపు మధుకర్ పార్టీకి రాజీనామా చేసి ఎంపి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సంధర్బంగా మధకర్ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో ఇందిరమ్మ ఇళ్లలో దళితులకు అవకాశం కల్పించకపోవడంతో పాటు అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు అవలంభిస్తున్న తీరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు అమలుకావడం లేదన్నారు. అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రణవ్‌బాబు ఓటమిలో కీలక పాత్ర పోషిస్తున్న ఒక మాజీ ప్రజాప్రతినిధి కనుసన్నల్లో మండల సీనియర్ నాయకుల చొరవతో దళిత బిడ్డలకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. సిరిసేడులో కాంగ్రెస్‌పై పూర్తిగా వ్యతిరేకత ఉందన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్ష/కరీంనగర్‌సిటీ:** మొంథా తుఫాన్‌వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు. గతవారం రోజుల క్రితం కురిసిన వర్షం కారణంగా చొప్పదండి నియోజకవర్గంలో వేల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నదన్నారు. రైతులు అరిగోస పడుతున్నా జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్వయంగా సివిల్ సప్లై శాఖ మంత్రిగా ఉండి కనీసం సమీక్షించిన దాఖలాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ప్రజలు,రైతులతో మమేకమై స్థానిక సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేవారన్నారు. ప్రస్తుతం ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే ఎక్కడుంటాడో ఎవరికీ తెలియదన్నారు. ప్రజలు వారిని గెలిపించింది ఇందుకేనా అని ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాల నుంచి రైతుల పట్ల ఇదే తంతు కొనసాగడం బాధాకరమన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 300 పై చిలుకు కొనుగోలు కేంద్రాలు ఉంటే ఇప్పటి వరకు పది నుంచి 15 శాతం వరకే సెంటర్లు ప్రారంభించారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలన్నారు. తడిసిన వరిధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తి రంగు మారినా, తేమశాతంతో సంబంధం లేకుండా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కాసిపేట :** సింగరేణిలో కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ మినుగు లక్ష్మీ నారాయణ, గొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం కాసిపేట ఒకటి, రెండవ గనులపై ధర్నా నిర్వహించి గని మేనేజర్ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలని, డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకం అమలు చేయాలని, డిస్మిస్ కార్మికులకు మరోసారి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. డిసిప్లీనరీ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలని ఇచ్చిన సర్క్యులర్‌ను యాజమాన్యం రద్దు చేయాలన్నారు. కొన్ని సంఘాలు ఎఐటియుసి యూనియన్‌పై చేస్తున్న అసత్య ప్రచారాలను కార్మికులు నమ్మవద్దని, ఎప్పటికైనా కార్మికుల పక్షాన పోరాడే ఏకైక సంఘం ఎఐటియుసి అని తెలిపారు. కార్మికులకు అన్యాయం జరిగితే వారి హక్కుల పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు నరసయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వెంకటేష్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ చారి, కమిటీ సభ్యులు శ్రీనివాస్, సాగర్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన నోడల్ అధికారి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మండలంలోని అచ్చంపేట్ దర్శ పాఠశాలను కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం గురువారం సందర్శించారు. ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్ష షెడ్యూల్ విద్యాశాఖ ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధం కావాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక రచించుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపి అందరూ ఉత్తీర్ణులయ్యేలా చూడాల్సిన భాధ్యత అధ్యాపకులదే అన్నారు. యన వెంట ప్రిన్సిపల్ కార్తీక సంధ్య, అధ్యాపకబృందం ఉన్నారు.

## పశువుల దొంగల అరెస్టు :ఎస్ఐ రాజేందర్



**ప్రజాపక్షం/చెన్నూరు :** రాత్రివేళ ఇళ్లల్లో కట్టేసి ఉంటున్న పశువులను దొంగతనంగా తీసుకెళ్తున్న దొంగలను గురువారం రోజున పట్టుకున్నట్లు కోటపల్లి ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఇటీవలే కోటపల్లి మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కొట్టె మల్లయ్యకు చెందిన ఎద్దును గుర్తు తెలియని వారు తీసుకెళ్లారనే పిర్యాదు మేరకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విచారణ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా మంథని గ్రామానికి చెందిన సమ్మయ్య, రవిలు రాత్రివేళ మల్లయ్య ఇంటి ముందు కట్టేసిన ఎద్దును దొంగతనంగా తీసుకెళ్లారని సిసి కెమెరాల ఆధారంగా గుర్తించి దొంగలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల దొంగతనం, అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

# షీటీం సేవలపై అవగాహన




**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** మహిళలు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ బిక్కు లాల్ అన్నారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో షీటీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ బిక్కులాల్ మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, వేధింపులు, చీటింగ్, సైబర్ మోసాలు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే డయల్ 100 లేదా షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 87126 70565కు వెంటనే సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీం అందుబాటులో ఉందని, ప్రతి మహిళా భద్రతను పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటుందని తెలిపారు. షీ టీం మహిళా సురక్షణ కోసం పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తుందని, ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని అన్నారు. ప్రతి విద్యార్థిని తమ హక్కులు, భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐ బిక్కు లాల్, ఎస్సై నర్సయ్య, ఏఎస్ఐ సునీత, మహిళా కానిస్టేబుల్ రమ, కానిస్టేబుల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పనులు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ (టి) మండలంలోని బెస్తవాడ, గొల్లవాడ, మేషన్ కాలనీ ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ఎంపిడిఓ సత్యనారాయణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కింద చేపట్టిన ఇందిరమ్మ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల నాణ్యత పట్ల ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడకూడదని, పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయని పరిస్థితిలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా లబ్ధిదారులు తమ పనుల పురోగతి వివరాలను ప్రతి మూడు రోజులకు ఒకసారి పంచాయతీ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

## 8 నుంచి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ మద్దిమడ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అమ్మ స్వరూపిణి శివాలయంలో ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు వైభవంగా ప్రారంభమవుతాయని ఆలయ పూజారి బెజ్జంకి సాయినాథ్ చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తత్రా భీమ్రావు తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శివాజ్ఞతో స్వయంభూయగా పరమశివుడు వెలిసిన ఏడాది కాలంలోపే గ్రామంలో సుందరమైన దేవాలయాన్ని నిర్మించుకున్నామని అన్నారు. ఆలయంలో శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన, ఆంజనేయ, సంతాన నాగేంద్ర, నవగ్రహ శిలా విగ్రహ సహిత, శిలా ద్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు జరిగే విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలకు సంబంధించిన పూజా కార్యక్రమాలను వారు వివరించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయ నేస్తానికి అండగా బాల్య మిత్రులు

**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన గురిజాల సుమతికి తన తోటి పదవ తరగతి బాల్య మిత్రులు అపన్న హస్తాన్ని అందించారు. వారం రోజుల క్రితం సుమతి భర్త అనారోగ్యంతో మృతి చెందారు. ఆరవ తరగతి చదువుతున్న ఒక కూతురు ఉన్న సుమతిని ఆపత్కాలంలో ఉన్న ఆత్మీయ నేస్తాన్ని పరామర్శించి, ఆర్థిక సాయంతో చేయూతనిచ్చారు. స్నేహితులందరూ ఏర్పరచుకున్న వసుదైక కుటుంబం ఎస్ఎస్‌సి 2005 జెవిఎన్ఆర్ఎం జెడ్‌పిఎస్ఎస్ ద్వారక సేవా ట్రస్ట్ ద్వారా రూ 40 వేలు గురువారం ఆమెకు అందజేశారు. కుటుంబ ఆపద సమయంలో భరోసానిచ్చిన బాల్యమిత్రులను గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు.



# త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం పరందోలి, ముఖదంగూడ గ్రామపంచాయతీలోని గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ జిల్లా విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పంట పొలాలలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం లేక కేవలం వర్షాధారం పైనే వ్యవసాయం చేస్తూ బతుకుతున్నామని ముఖదంగూడా, పరండోలి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తమ గ్రామాలలో విద్యుత్ స్తంభాలపై తీగలు వేలాడుతున్న విషయం అధికారులకు చెప్పిన స్పందించడం లేదని, తద్వారా గ్రామంలో విద్యుత్ తీగలు గాలి దుమారంతో ఒకదానికొకటి తగిలి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, ఇప్పటికైనా స్థానిక మండల, జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ గ్రామాల విద్యుత్ తీగలను సరిచేసి గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారని తెలిపారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శశాంక్, సాయి కుమార్ పాల్గొన్నారు.



## మహిళల రక్షణకు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలి

### షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ బిక్కులాల్

**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** మహిళలు తమ భద్రత కోసం షీ టీం సేవలను ఉపయోగించుకోవాలని షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ బిక్కులాల్ అన్నారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో షీ టీం సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ఐ బిక్కులాల్ మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, వేధింపులు, చీటింగ్, సైబర్ మోసాలు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు జరిగితే డయల్ 100 లేదా షీ టీం హెల్ప్‌లైన్ నంబర్ 87126 70565 కు వెంటనే సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీం అందుబాటులో ఉందని, ప్రతి మహిళా భద్రతను పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటుందని తెలిపారు. షీ టీం మహిళా సురక్షణ కోసం పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో పర్యవేక్షణ చేస్తుందని, వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని అన్నారు. ప్రతి విద్యార్థిని తమ హక్కులు, భద్రత గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నర్సయ్య, ఎఎస్ఐ సునీత, మహిళా కానిస్టేబుల్ రమ, కానిస్టేబుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ నిర్వాసితులకు న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల వల్ల ఉపాధి కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి డిమాండ్ చేశారు. సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నామని, కానీ రోడ్డు విస్తరణలో వ్యాపారులు, చిరు వ్యాపారులు జీవనోపాధి అయిన దుకాణాలు, షెడ్లు కోల్పోతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. గతంలో కూడా రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారి పరిస్థితి దయనీయమైందని, ప్రస్తుతం ఉపాధి కోల్పోతున్న వారందరి సమాచారాన్ని సేకరించి పారదర్శకంగా ఎటువంటి అవినీతికి చోటు లేకుండా వారు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వమే దుకాణాలు, షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రజలు షాపింగ్ చేయుటకు వస్తే వాహనములు నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల రోడ్డుపైనే నిలుపవలసి వస్తుందని, పోలీసులు ఛాలన్లు విధిస్తున్నారని, దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి తిలక్ అంబేద్కర్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్, జిల్లా సమితి సభ్యులు రాజం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు సోనీ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ అయోధ్యకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఈ రోజు ప్రయాగ్ రాజ్,అయోధ్య,కాశీ యాత్ర బస్సు బయలు దేరింది.అయోధ్య,కాశీ కి నిర్మల్ డిపో నుండి వెళ్లడం ఇది రెండవ బస్సు.అయోధ్య వెళ్లే భక్తులు ఆదరించడం వల్ల రెండవ బస్సు నడపడం జరిగిందని ఇంకా చాలా మంది భక్తులు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారని మరొక బస్సు నడపడానికి తేదీ నిర్ణహిస్తామని డిపోమేనేజర్ కే.పండరి తెలిపారు. అలాగే రేపు,అరుణాచలం,తిరుపతి బస్సు వెళుతుందని ఆయన తెలిపారు.నిర్మల్ డిపో నుండి వివిధ దేవాలయాలకు యాత్రలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని ప్రయాణికులు ఆదరించాలని ఆయన కోరారు.త్వరలో పండరి పూర్,తుల్జాపూర్,కొలహాపూర్,భద్రాచలం,సింహాచలం,అన్నవరం రామేశ్వరం,శ్రీరంగం,కంచీపురం,అరుణాచలం,శబరిమలై నడపనున్నట్లు ఆయన తెలిపారు.ప్రయాణికులు ఆర్టీసీ ని ఆధారించాలని ఆయన కొరారు.

## హనుమకొండలో ఆదిలాబాద్ విద్యార్థుల జిమ్నాషిక్స్ మెరుపులు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ (జె.ఎన్) స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో అండర్ 14,17,19 విభాగాల బాలబాలికలకు రాష్ట్ర స్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ జిల్లా పేరు నిలబెట్టారు.ఈ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ జిల్లా పేరు నిలబెట్టారు.బాలికల విభాగంలో శ్రుతి,శ్రీలత,ఆకృతి,రుద్రాక్ష,రక్షిత,వర్షిత,కేశవి,పావని మెరిశారు.బాలుర విభాగంలో ఆదిత్య,అఖిల్ సాయి,హృతిక్ రాజ్,వర్షిత్,ప్రేమ్,రక్షిత్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను జిల్లా విద్యా శాఖ అధికారి (డిఈవో)భోజన్న,ఎస్.జి.ఎఫ్ సెక్రెటరీ రవి,వారి కోచ్‌లు అభినందించారు.




## ఉపాధి పనుల్లో బయటపడ్డ అవినీతి అక్రమాలు

### ముధోల్ -ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్



**ప్రజాపక్షం/ముధోల్ :** మండల కేంద్రమైన ముధోల్ లోని మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను గురువారం నిర్వహించారు.మండలంలోని 19 గ్రామపంచాయతీ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన 2024 ఏప్రిల్ నుంచి 2025 వరకు రూ.4.59 కోట్లతో జరిగిన వివిధ పనులపై బృందాలు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్‌డీవో విజయలక్ష్మి పలు అంశాలపై మాట్లాడారు సభ్యులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు.పంచాయతీ కార్యదర్శులు,టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదన్నారు.అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ ముధోల్ మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక తనిఖీల్లో ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు పాల్పడినట్లు తెలిపారు.అలాగే రికార్డులను సక్రమంగా లేకపోవడం,మాస్టర్ల కొట్టివేత,ఉపాధి హామీ పనుల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లను పెటుకొని వారి సౌలభ్యం కోసం అక్రమాలకు పాల్పడడం జరిగిందన్నారు.ఒకరికి రెండేసి జాబ్ కార్డులు ఉండడం,పనులకు రాకున్న డబ్బులను స్వాహా చేసుకోవడం బయటపడిందన్నారు.దీంతో తనిఖీలో నిర్లక్ష్యం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసామన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్ పై పూర్తి విచారణ చేపట్టాలని ఎంపీడీవో కు ఆదేశించారు.ఈ సామాజిక తనిఖీల్లో రూ.14వేలు జరిమానాలు విధించినట్లు తెలిపారు.రికార్డుల పరంగా రూ.71,194 పెనాల్టీ రీకవరీకి ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సామాజిక తనిఖీలో బయటపడ్డ అక్రమాలే కాకుండా మరిన్ని అక్రమాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

## వృత్తి శిక్షణ కార్యక్రమం ఆకస్మిక తనిఖీ

### జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురామ్



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న వృత్తి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎ అండ్ టి వొకేసనల్ విద్యార్థులకు నవంబర్ 1 వొకేషనల్ విద్యార్థులకు విద్యార్థులకు నవంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు వృత్తి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది.ఇందులో భాగంగా,గురువారం రోజున విద్యార్థులు స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శిక్షణ పొందారు.ఈ సందర్భంగా,విద్యార్థులు సహకార సంఘాలలో ఖాతా పుస్తకాలను నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా చూసి,ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందారు.పుస్తకాల నిర్వహణ,లావాదేవీల నమోదు వంటి అంశాలపై విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకున్నారు.జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ ఈ శిక్షణ శిబిరాన్ని అకస్మాత్తుగా సందర్శించి,శిక్షణ నాణ్యతను పరిశీలించారు.శిక్షణ నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.వారి సందేహాలను నివృత్తి చేస్తూ,శిక్షణ ద్వారా పొందుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ తరహా వృత్తి శిక్షణ భవిష్యత్తులో వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు శోభన్ బాబు,శ్రీనివాస్,కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ పాల్గొన్నారు.

## రైస్ మిల్లులలో జరిగిన అవినీతి,అక్రమాలను బహిర్గతం చేయాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గంలోని రైస్ మిల్లులలో జరిగిన అవినీతి,అక్రమాలను బహిర్గతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు.గురువారం ఖానాపూర్ పట్టణంలోని విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఖానాపూర్,కడెం,మండలాల్లోని రైస్ మిల్లులలో నిల్వ ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం కళ్లు గప్పి,గుట్టుచప్పుడు కాకుండా తరలించి,అక్రమాలకు పాల్పడ్డ రైస్ మిల్లులు యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిధులు రికరవరీ చేయాలని డిమాండ్ చేశారు.గతంలో పలు రైస్ మిల్లులలో విజిలెన్స్,ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి రైస మిల్లులను మాత్రం సీజ్ చేయలేదన్నారు.ఒక్కో రైస్ మిల్లు నుంచి ప్రభుత్వం వరి ధాన్యం ఎంతో కొనుగోలు చేసిందో,ఎంత మిగులు ఉందో అధికారులు సమగ్రంగా విచారణ జరపాలని అన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తం

### సిఐ ప్రేమ్ కుమార్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాగజ్ నగర్ పట్టణ సిఐ ప్రేమ్ కుమార్ అన్నారు. కాగజ్ నగర్ పట్టణంలో ఎస్‌పిఎం క్రీడా మైదానంలో గురువారం ఉదయం వాకింగ్‌కు వచ్చే ప్రజలను కలుసుకుని, సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దని అవగాహన కల్పించారు. సైబర్ మోసగాళ్లు ఫోన్ కాల్స్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ట్రేడింగ్, ఫేక్ లింక్స్ ద్వారా మోసాలు చేస్తున్నారని, అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటిపి, ఆధార్ వంటి సమాచారాన్ని ఎవరికీ ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రావు అన్నారు.సారంగాపూర్ మండలంలోని సుప్రసిద్ధ అడెల్లి గ్రామంలో గల శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.గురువారం నిత్యవిధి చండి హోమం,మూలమంత్ర హోమము ప్రతిష్టాంగ హోమాలు,సామూహిక కుంకుమార్చన జరిపారు. మధ్యాహ్నం డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు,నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేపట్టారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ మండల పార్టీ అధ్యక్షులు,వివిధ దేవాలయాల చైర్మన్‌లు,ధర్మకర్తలు,మాజీ ఏఎంసీ చైర్మన్‌లు,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లు,మాజీ మునిసిపల్ చైర్మన్ లు,మాజీ కౌన్సిలర్‌లు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,వీడీసీ సభ్యులు,జిల్లా కాంగ్రెస్ లోని అన్ని విభాగాలు నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## టెంబరేనిలో దైవ శాసనాల వెలుగు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నర్సాపూర్ (జి) మండలం టెంబరేనిలో అరుదైన ఉర్దూ,పార్సీ భాషల్లో చెక్కిన రెండు దైవ శాసనాలు వెలుగులోకి వచ్చాయి.గ్రామంలోని "షా లుత్‌ఫులా దర్గా" వద్ద 17వ శతాబ్దానికి చెందిన ఈ శాసనాలను ప్రముఖ కవి,చరిత్ర పరిశోధకుడు డాక్టర్ తుమ్మల దేవరావ్ గుర్తించారు.దీని భావం అల్లా ఉత్తమ రక్షకుడు,అత్యంత దయవంతుడు అని ఈ శాసనాలు ఖురాన్‌లోని 61వ అధ్యాయం,3వ భాగం నుండి స్వీకరించిన దైవ సందేశాలని దేవరావ్ తెలిపారు.నిజాం కాలంలోనే 1961 17 సంవత్సరాల్లో ఈ దుర్గా నిర్మాణాన్ని పురావస్తు శాఖ అరుదైన కట్టడంగా గుర్తించి రికార్డులో నమోదు చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు,దర్గా కమిటీ సభ్యులు,నిమ్మల శ్రీధర్ రెడ్డి,తుమ్మల సుజాతతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెడుతున్న మోడి, అమిత్‌షా

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభలు విజయవంతం




**ప్రజాపక్షం/నిజామాబాద్ :** దేశ సందపను పెట్టుబడి దారులకు మోడీ, అమిత్‌షా దోచి పెడుతున్నారని రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిసినవన్నారు. గురువారం 3వ జిల్లా మహాసభ బొంబాయి గంగన్న అధ్యక్షతన మోపాల మండలం ఠాణాకుర్ద్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించగా ఈ మహాసభకు ముందుగా అమరవీరులకు సంతాప తీర్మానాన్ని పెట్టి నివాళులర్పించారు. ఈ మహాసభ ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య విచ్చేశారు. విశిష్ట అతిథులుగా సీపీఐ నాయకులు భూమయ్య, పి.సుధాకర్, రాజన్న, రాజారెడ్డి, రాజేశ్వర్ పాల్గొని మాట్లాడారు. దేశంలోని బీజేపీ నాయకులు పోరాడి సాధించుకున్న వ్యవసాయ కార్మికుల హక్కుల చట్టం ఉపాధిహామీ చట్టం అనేక సంక్షేమపథకాలు కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా చర్యలు చేపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో కూలీలుగా పని చేస్తున్న వీరికి ఉండటానికి ఇల్లు చేయడానికి పని కల్పించాల్సిన పరిస్థితి లేదని, దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెడుతున్న మోడీ, అమిత్‌షాలు ఉద్యమాలకు అండగా ఉంటూ పోరాటాలను నిర్వహిస్తున్న వామపక్ష భావజాలంతో పని చేస్తున్న నక్సలైట్లను మేధావులను, టెర్రరిస్ట్‌ల కన్నా హీనంగా కృరాతి కృరంగా హత్య చేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. సంవత్సారనికి 250 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజుకు 700 రూపాయలు దిన సరి కూలీ ఇవ్వాలని, ఈవిధంగా పేదవాళ్లను ఆదుకోవటానికి ఉపాధిహామీ చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే మూడు సంవత్సరాలకు నూతన కమిటీని ఎన్నుకోవాలన్నారు. అధ్యక్షులుగా బొంబాయి గం గన్న, ప్రధాన కార్యదర్శిగా చంద్రపు సాయగౌడ్‌లను ఉపాధ్యక్షులుగా మాకూరు సాయిలు, రాందాస్, సహా య కార్యదర్శి లక్ష్మన్, రాంబాబులను జిల్లా కోశాధికారిగా 8 మంది కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు.

## కొమలంచలో బోనాల పండుగ

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** మహ్మద్‌నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో గ్రామస్థులు బద్ది పోచమ్మకు బోనాల పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు బద్దిపోచమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా చివరి రోజు గ్రామంలోని మహిళలు డప్పు చప్పుళ్ళ నడుమ బోనాలతో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించడమే కాకుండా తమ పిల్లాపాపలను చల్లంగ చూడుమంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు పెంటయ్య, ఉపాధ్యక్షుడు రవీంధర్, నాయకులు కాశీరాం, శంకర్, సాయిలు, శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్ధిక స్వావలంబన సాధించాలి

**ప్రజాపక్షం/నిజాంసాగర్‌:** డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్ధిక స్వావలంబన సాదించి తమ కాళ్ళపై తాము ఎదగాలని నిజాంసాగర్ సీఆర్ పీలు శ్రీలత, అనురాధలు సూచించారు. గ్రామసంఘాలను ఏ విధంగా బలోపేతం చేసుకోవాలి అనే అంశంపై గ్రామసంఘాల పాలకవర్గ సభ్యులకు మండలకేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వీరికి సీఆర్‌పీలు శిక్షణనిస్తూ సంఘాలను ఏ విధంగా బలోపేతం చేసుకోవాలి, సభ్యులు ఆర్ధికంగా స్థిరపడాలంటే ఏ విధమైన కార్యాచరణ పాటించాలనే అంశంపై వివరించారు. శిక్షణ కార్యక్రమంలో నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 35 గ్రామ సంఘాల అధ్యక్షులు, ఎంపీడీఓ శివకృష్ణ, అకౌంటెంట్ సాయిలు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** మోర్తాడ్ మండలంలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. మోర్తాడ్ మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాలెం కు చెందిన జైనబ్ ఫాతిమా పదవ తరగతి విద్యార్థిని వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి సాధించింది. అదే విధంగా అస్తబేగం పదవ తరగతి విద్యార్థినీ ఉపన్యాస పోటీలో మూడవ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్ రావు విద్యార్థీనులను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా ఇలాంటి పోటీలలో పాల్గొని బహుమతులు గెలవాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయ బృందం మహేష్ కుమార్, రాజేందర్, జయశ్రీ, త్రివేణి, సైఫ్ అలీ, నచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు ఎ. విఠల్ గౌడ్




**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన 13 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గీత కార్మికుల న్యాయమైన డిమాండ్లను, సమస్యలను వెంటనే పరిస్కరించాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ. విఠల్ గౌడ్ అన్నారు. గురువారం సుభాష్‌నగర్ లోని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలన్నారు. గీత పనివారు ప్రమాదవశాత్తు చెట్లపై నుంచి పడి మరణించిన, వికలాంగులైనా గీత కార్మికుల కుటుంబాలకు ఇవ్వాల్సిన 13 కోట్ల రూపాయల ఎక్సెన్సు తక్షణమే విడుదల చేయాలి, రెండు గీత వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను ఐదు లక్షల నుండి పది లక్షలకు క్షతగాత్రులకు రెండు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని టిఎఫ్‌టి సహకార సంఘాలలో చెట్లు గీసే గీత కార్మికులందరికి సంపూర్ణంగా సేఫ్టీ కిడ్స్ అందించాలి, టిఎఫ్‌టి, సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలి. గీత పనివాళ్ల కొరకు గ్రామాలలో పది ఎకరాలకు కార్పొరేషన్ పరిధిలో వెయ్యి ఎకరాలలో వనాలను పెంచి కల్లు గీత వృత్తి, పర్యావరణ, కాపాడే విధంగా ప్రభుత్వాలు ఈత వనాలు చేపట్టాలి. ప్రభుత్వ పథకాలలో గీత వృత్తి దారుల కుటుంబాలకు విద్యా, వైద్య, గృహ వసతి, విదేశీ విద్య అభ్యసించుటకు, ఆర్థిక సహకారం అందించాలి. బిసి రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలి. డి. వెంకాగౌడ్, సాయిబాబాగౌడ్, జి.స్వామి గౌడ్, డి. రాజాగౌడ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి పోల్‌ను ఢీకొన్న కారు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓ కారు అదుపు తప్పి కరెంట్ ఫోల్ ను ఢీకొన్న ఘటన ఎడపల్లి మండలంలోని సాటాపూర్ గేటు సమీపంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఏపీ 09 సిఎల్ 9073 నంబర్ గల కారు ఎడపల్లి మండలం లోని సాటాపూర్ గేటుకు సమీపంలో అదుపు తప్పి ఒక్కసారిగా రోడ్డు పక్కకు వెళ్లిపోయి ఓ కరంట్ పోల్ ను ఢీ కొట్టింది. దీంతో పోల్ విరిగిపోయి కరెంట్ తీగలు కిందపడిపోయాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో జనాలు ఊపిరి పీల్చుకున్నారు.

## ఉపాధ్యాయునికి వీడ్కోలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని కొలాంగూడ పరిధి దేవునిగూడ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బాస రాజశేఖర్ కు గ్రామస్థులు,తోటి ఉపాధ్యాయులు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా కొలాంగూడ ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు రాజశేఖర్ ను విద్యార్థులు,ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ప్రధనోపాధ్యాయుడు తిరుమలేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రాజశేఖర్ తన ఉత్తమ బోధన తీరుతో విద్యార్థులు,గ్రామస్థుల మనస్సు గెలుచుకున్నారన్నారు.పాఠశాల,విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తూ సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అఖిల్,అంగన్వాడీ టీచర్ శారద,గ్రామస్థులు,విద్యార్థుల పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీలో కాలు జారిపడి మ హిళా మృతి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** సోన్ మండలంలోని లోకల్ వెల్మల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ)లో బట్టలు ఉతికేందుకు వెళ్లి ముడ సాయవ్వ(55) అనే మహిళ ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెందింది.లోకల్ వెల్మల్ గ్రామానికి చెందిన ఈమెకు భర్త ముడ గంగన్న,ఇద్దరు పిల్లలు ఉన్నారు.బట్టలు ప్రమాదవశాత్తు కాలు జారిపడడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని గ్రామస్తులు తెలిపారు.ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన ఎంపిడిఒశ్రీధర్

**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని బోల్సా,గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఎంపీడీవో శ్రీధర్,ఎంపీఓ అమీర్ ఖాన్ పరిశీలించారు.పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు.సన్మానించిన వారిలో గ్రామ కార్యదర్శి వినయ్,ఇందిరమ్మ కమిటీ గ్రామ అధ్యక్షుడు సుదర్శన్,జంగు పోతన్న యాదవ్ ఉన్నారు.

## స్కూల్ బస్సు లారీ ఢీ

### తప్పిన పెను ప్రమాదం




**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండలంలో కొత్తపల్లి గ్రామంలో బ్రిలియంట్ స్కూల్ బస్సు ఎపి29టిజి0957 బస్సును టిఎస్16 యుడి8121 లారీ ఢీకొట్టడంతో బస్సులోని పిల్లలకు స్వల్ప గయాఆలతో బయట పడినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే కారనం డ్రైవర్ మద్యం మత్తులో బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. లారీ డ్రైవర్‌కు గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారమివ్వగా వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.25 లక్షల నిధుల విడుదల

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని చేపూర్ గ్రామాభివృద్ధి పనుల కోసం ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.25లక్షలు విడుదలైనట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఎస్సీ వాడలో మురుగు కాలువలు, ఇతర రోడ్ల అభివృద్ధి కోసం ఆ గ్రామం నుంచి ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డి ద్వారా వచ్చిన వినతి మేరకు నిధుల విడుదలకు వినయ్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదించగా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద నిధులు రూ.10లక్షలు సీసీ రోడ్లకు 15 లక్షలు డ్రైనేజీలకు విడుదలైనట్లు చిన్నారెడ్డి తెలిపారు. అందులో భాగంగానే పంచాయతీరాజ్ ఏఈ నితీష్ గురువారం గ్రామాన్ని సందర్శించి కొలతలు ప్రారంభించారు. ఇక గ్రామాభివృద్ధి పనులకు మార్గం సుగమమైందని నాయకులు అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, సంజీవ్, చరణ్, శ్రీను, సుభాష్, భాస్కర్, చిన్నయ్య పాల్గొన్నారు.



# బాల్య వివాహం చేస్తే రెండేళ్లు జైలు, లక్ష జరిమానా

### జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** బాల్య వివాహం చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సామాజిక సమస్య అని, చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ యాక్ట్ 2006 ప్రకారం బాల్య వివాహం చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి బూర్ల మహేష్ హెచ్చరించారు. ఆసిఫాబాద్ మండలం పరిషణం బాల గ్రామంలో గురువారం రోజున ప్రత్యేక బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలలో ఆరోగ్య సమస్యలు, విద్య మధ్యలో ఆగిపోవడం, మానసిక ఒత్తిడులు వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. వివాహం జరిపే తల్లిదండ్రులు, పంచాయతీ పెద్దలు, బంధువులు, మత పెద్దలు, ఆ వివాహానికి సహకరించే వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని స్పష్టం చేశారు. చట్టం ప్రధాన ఉద్దేశ్యం శిక్షించడం కాకుండా అవగాహన కల్పించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడడం అని అన్నారు. ప్రభుత్వం బాలికల విద్యకు అత్యధిక ప్రాధాన్య త ఇస్తూ కెజి టు పిజి వరకు ఉచిత విద్య అందిస్తోందని, ప్రతి తల్లిదండ్రి తమ కుమార్తెలను చదివించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలని, గ్రామాల్లో డ్రాపౌట్ రేటు పూర్తిగా తగ్గించేందుకు ఉపాధ్యాయులు, గ్రామ స్థాయిలోని కమిటీలు, తల్లిదండ్రులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహం జరిగితే వెంటనే 112 లేదా 1098 టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని, డిసిపియు బృందం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జెండర్ స్పెషలిస్ట్ రాణి, కౌన్సిలర్ చంద్రశేఖర్, శూర్ ఎన్‌జిఒ ప్రతినిధులు దేవాజి, కేస్ వర్కర్ సుకన్య, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండలంలో రామ్‌నగర్ ఈస్గాం గ్రామానికి చెందిన సూరజ్ ఘరామి (33) గత మూడు రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. మద్యానికి అలవాటు కారణంగా అప్పుడప్పుడు మానసిక స్థితి కోల్పోయి ప్రవర్తించేవాడని కుటుంబసభ్యులు తెలిపారు. అతని జాడ కోసం శోధన చేసిన కుటుంబసభ్యులు, గ్రామస్థులు గురువారం చుంచుపల్లి గ్రామ శివారులోని చెరువులో నీటిలో మృతి చెందిన స్థితిలో అతని శవాన్ని గుర్తించారు. మృతుని తండ్రి గౌర్ ఘరామి ఫిర్యాదు మేరకు సిర్పూర్ టి పో లీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎసిపి రవికుమార్, సిఐ శశిధర్ రెడ్డి



**ప్రజాపక్షం/మందమర్రి :** డిజిటల్ ప్రపంచంలో విద్యార్థులు సురక్షితంగా ఉండేలా అప్రమత్తత పెంచే లక్ష్యంతో మందమర్రి పోలీసులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సైబర్ జాగరూకత దివాస్ కార్యక్రమం నిర్వహించారు. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక యుగంలో యువత ఇంటర్‌నెట్ వాడకంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు అమాయకులను టార్గెట్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. పార్ట్ టైమ్ జాబ్ స్కామ్‌లు, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్, పెట్టుబడి మోసాలు, కస్టమర్ కేర్ సంబంధిత మోసాల గురించి విద్యార్థులను అప్రమత్తం చేశారు. అవగాహన విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పంచుకోవాలని, విద్యార్థులు నేటి తరుణంలో ఎక్కువగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి, అపరిచితుల నుండి వచ్చే లింకులు, కాల్స్, సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత ఆర్థిక సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు. ఎలాంటి మోసం జరిగినా ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# కాళేశ్వరం జోన్ 11వ జోనల్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభం



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్ :** మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ జి చంద్రయ్య కాళేశ్వరం జోన్ 11వ జోనల్ లెవెల్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. లక్షెట్టిపేట గురుకుల పాఠశాల వేదికగా ఈ వేడుకలు అట్టహాసంగా గురువారం ప్రారంభమయ్యాయి. దీపారాధనతో, జెండాల ఆవిష్కరణతో, ఒలింపిక్ క్రీడా జ్యోతి ప్రజ్వలన్నతో, క్రీడాకారులచే ప్రమాణంతో ప్రారంభమైన పోటీలు మరో రెండు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన వారు విజయాన్ని ఆస్వాదించాలని, ఓడిన వారు కృంగి పోకుండా తిరిగి రెండవ అవకాశం కోసం ప్రయత్నించాలని అన్నారు. ప్రభుత్వం క్రీడల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, బాలికలందరూ తమకు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం డిఎంహెచ్ఒ ఎస్. అనిత మాట్లాడుతూ తాను గవర్నమెంట్ పాఠశాలలోనే చదివి ఈ స్థాయికి వచ్చానని, బాలికలు అందరూ క్రీడా పోటీల్లోనే కాకుండా, విద్యా విషయకంగా కూడా ఉన్నత స్థానాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. మార్కెటింగ్ డిప్యూటీ చైర్మన్ ఎండి ఆరిఫ్ మాట్లాడుతూ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు లక్షెట్టిపేట గురుకుల పాఠశాల వేదికగా కావడం సంతోషమని, బాలికలందరూ చక్కని క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొని, తమ ప్రతిభ కనబరచాలని ఉద్ఘాటించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమా కల్యాణి తమ విద్యార్థులు ఆటల్లోనూ విద్యలోనూ రాణిస్తున్నారని కొనియాడారు. గురువారం జరిగిన క్రీడా పోటీల్లో అండర్ 14 విభాగం ఖోఖోలో సిర్పూర్ టి పాఠశాల, చెన్నూర్ పాఠశాలలు గెలుపొందాయి. అండర్ 14 వాలీబాల్ విభాగం మొదటి రౌండులో లక్షెట్టిపేట పాఠశాల, మల్లాపూర్ పాఠశాల గెలుపొందాయి. అలాగే, అండర్ 14 విభాగం 600 మీటర్ల పరుగు పందెంలో లక్షెట్టిపేట పాఠశాల నుంచి అంజలి మొదటి స్థానం, అలేఖ్య రెండవ స్థానం, రామగుండం నుంచి అభినయ మూడవ స్థానం సాధించారు. అండర్ 17 విభాగం 3 వేల మీటర్ల పరుగు పందెంలో మల్లాపూర్ నుంచి అభినయశ్రీ మొదటి స్థానం, నంది మేడారం నుంచి శశికిరణ్ రెండవ స్థానం, లక్షెట్టిపేట నుంచి వేదన సాయి మూడవ స్థానం సాధించారు. అండర్ 19 విభాగం 3వేల మీటర్ల పరుగు పందెంలో చిట్యాల నుంచి సుమశ్రీ మొదటి స్థానం, రాణి రెండవ స్థానం, మందమర్రి నుంచి శృతి మూడవ స్థానం పొందారు.



## ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీకి ఘన సన్మానం



**ప్రజాపక్షం/మంచిర్యాల :** ఇటీవల గ్రూప్1 నియామకాల ద్వారా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై మంచిర్యాల జిల్లాకు కేటాయించబడి విధుల్లో చేరిన ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీని జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ గురువారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ గ్రూప్1 పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రజాసేవలో అడుగుపెట్టిన విలాయత్ అలీ వంటి అధికారుల వల్ల యువతకు స్ఫూర్తి లభిస్తుందని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో చింతగూడ గ్రామవాసి కుంద నవీన్ పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల :** మంచిర్యాల జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు, ఏడు నెలల పిఆర్‌సి ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని కోరుతూ ఎఐటియుసి అనుబంధిత నేషనల్ హెల్త్ స్కీమ్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు గురువారం రోజున డిఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శాంతి కుమారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్, రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు కీర్తి, రజిత పాల్గొన్నారు.

## ఒక్క నాటకం పదివేల ఉపన్యాసాలతో సమానం

### సత్య హరిశ్చంద్ర నాటక కళాకారులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/దండేపల్లి/ మంచిర్యాల టౌన్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడెం గుట్ట సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రదర్శించిన 'సత్య హరిశ్చంద్ర' నాటక కళాకారులను తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య, మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాపు ఉమా మహేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు డా. జానపాటి శరత్ బాబు మాట్లాడుతూ పదివేల ఉపన్యాసాలు ఇవ్వలేని ఒక సందేశాన్ని నాటకం అత్యంత ప్రభావవంతంగా అందిస్తుందని కొనియాడారు. నాటకాలు కళాకారుల ప్రతిభను సమాజానికి చాటుతాయని అన్నారు. స్థానిక కళాకారులు ప్రదర్శించిన నాటకం ఆహుతులను భక్తులను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. అనంతరం నాటక ప్రదర్శనలో పాల్గొన్న 22 మంది కళాకారులకు శాలువాలు కప్పి సన్మానం చేసి, వారి ప్రతిభను అభినందించారు. సన్మాన సలహాదారులు గుండేటి యోగేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండు జనార్ధన్, ఉపాధ్యక్షులు పొనగంటి దక్షిణామూర్తి తోపాటు జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

